# క్రీస్తు బాటలో అందరూ నడవాలి



'యాపిల్' ఆధ్వర్యంలో గుణదలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు



గుణదల, న్యూస్‌లైన్ :

ఏసుక్రీస్తు ఆచరించి చూపిన ప్రేమ, దయ, కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని క్యాథలిక్ డయోసిస్ పొక్రెయిటర్ ఫాదర్ మందాడి ప్రసాద్ అన్నారు. యాపిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గుణదలలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మందాడి ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీస్తును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఈ క్రిస్మస్ ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ కన్వీనర్ ఏవీ రంగారావు మాట్లాడుతూ యాపిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పేద విద్యార్థులకు విద్యనందించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యాపిల్ సంస్థ డైరెక్టర్ స్నేహలత, కార్యవర్గ సభ్యులు సురేశ్, డీవీ రాజు, శేషు పాల్గొన్నారు.